Regd. No. H.N.B. 18

విడి ప్రతి 60 పైసలు

10-7-1981 శుక్రవారం

అన్ని స్కూళ్ల
యూనిఫారం
వస్త్రములు
కాటన్, టెరికాటన్‌లలో
లభించును.
మోడరన్ స్టోర్స్
ట్రంకురోడ్డు నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 28

WANTED
LADY B. Ed. Teacher
to Work PART TIME
Contact.
Rtn: D. C HARI BABU
XEROX
Jonnalagaddavari St.
NELLORE
Phone: 649

# అంతా అబందర రాజ్యంగా ఉంది!

రేటులో రేడాతప్ప అంతా అమ్ముడు పోయినారే. కాకుంటే బేరంచేయడంలో వ్యత్యాసం వుండారి జిల్లా పరిషత్తు అధ్యక్షపదవి ఎన్నికల సందర్భంగా యీ విషయం రాజకీయ వర్గాలలో రుజువైందంటున్నారు. ఇంచుమించు అన్ని జిల్లాల నుంచి ఓటర్లు భాగ్యనగర్‌లో మకాంవేశారు. హోటళ్ళు, క్వార్టర్లు, లాడ్జీలు ఎక్కడా ఖాళీలేవు. కోళ్ళ విందులు, ఏనోదాల ప్రదర్శనలు రకరకాల వస్త్రదులు. పిటిషన్లు... చేసి గిట్టుబాటు పెత్తనం చేస్తున్నారు పైకి చూడని మంత్రులంతా వారికిమరీ హాయి

పరిషత్ ఎన్నికల తతంగం కోర్టు కెక్కింది. మంత్రిమండలి ప్రతిరోజూ సమావేశమై నిర్ణయాలు చేసింది ఆ నాపేరి గారి రాజ్యంవలె వున్నదనే వ్యాఖ్య వినవచ్చింది అయినా అంతే పాగి పోతూనే వున్నది.

నాకు దక్కినవన్నా చూ. ఏమైతేనేమి అని, జిల్లాపరిషత్ ఏకగ్రీవం చేయించిన మంత్రిపై కుల పెద్దలు ఆగ్రహిస్తున్నారు. పైగా ప్రక్క జిల్లాల వాళ్లు బేరాలట. వెయ్యిరూపాయలే లేనుకెళ్ళిన వరం నోటమూటరాక, పాగాకు డబ్బుకు పోటీవడలేక వెనక్కు వచ్చేశారట

కృష్ణజిల్లాలో కోట్లాటల విధంగా మంత్రులు, శాసనసభ్యులు మారిపోతున్నారు.

ఈలోగా ఢిల్లీ కాంగ్రెస్ (ఐ) నుంచి, ప్రధానినుంచి సూచనలు వచ్చాయని, జిల్లా పరిషత్తులలో వెనుకబడిన వర్గాలకు బాగా ప్రాబల్యం యిస్తేనే కాంగ్రెస్ (ఐ)ఖ్యాతి పోవడం తెలిపిందే చెన్నారెడ్డికాలంలో సాగినంత దాహటంగాకాకున్నా, దాక్షిణ్యంతో యీరబ్బు వసూళ్ళు జరుగుతున్నదని తెలుస్తున్నది. ముఖ్యమంత్రి కొందరు మంత్రులకు "కోటాలు" నిర్ణయించారని ఎన్నికలపేరిటనే చేతుల తడికాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. అయితే అధికారులను వసూళ్ళకు అంతగా వినియోగించలేదంటున్నారు.

ముఖ్యమంత్రి అంజయ్యకూడా కొత్తలో మాట్లాడినట్లు అనేకవిగురించి యిప్పుడు అంతగామాట్లాడడంలేదు. ...

ఢిల్లీలో మన రాష్ట్ర ప్రతినిధిగా నియమితులైన ఇంద్రసేన రెడ్డి ఎప్పుడూ హైదరాబాద్‌లోనే కనిపిస్తున్నారు. బహుశః యిక్కడినుంచే చక్రం తిప్పిస్తున్నారేమో తెలియదు. కాని ఆ నియామకంవలన రాష్ట్రానికి ఇంతవరకు ఒరిగిందేమీ కనిపించడంలేదు. ఢిల్లీలో పెద్ద అధికారులు, రాజకీయవేత్తలు ఇంద్రసేనరెడ్డి చాలాచిన్నవాడుగా భావించారు. కాని హైదరాబాద్‌లో మాత్రం అన్నింటికీ ఇంద్రసేనరెడ్డి ప్రభావం,

## ✳ జిల్లాపరిషత్ ఎన్నికలలో డబ్బు-కులం! ✳ ముఖ్యమంత్రి నిలకడలేని మాటలు అన్ని అనర్థాలకు మూలకారణం ✳ రైస్‌మిల్లర్లనుంచి ఇరవైలక్షలు వసూలై కీలకస్థానాల్లో వున్నవారికి చేరిందట! ✳ అంజయ్య అవినీతిని నిర్మూలిస్తాననడం చేపలకు వాసన తీసేస్తాననడమే! ✳ ఢిల్లీ మంత్రి ఇంద్రసేన రెడ్డి ఎప్పుడూ హైదరాబాదులోనే! ✳ రిజర్వేషన్లు తీవ్ర పరిణామాలకు దారితీసేట్లున్నాయి!

...వంత పుచ్చుకున్నవారంతగా, అమ్ముడుపోకారమనుకున్నవారిని దాచిపెట్టిన సందర్భాలున్నవి. లోగడ మైనర్ సంతాయిలే చేతుల రెక్కేపద్ధతి వుండేది. ...ఓటింగ్ ఎంత దాహటంగా జరి...శ్యం, కొల్లాటలు అంత బహి...జరిగేవి. చరిత్ర పునరావృత...గా అప్పట్లున్నది నేటిపరిషత్తుల కథ చూస్తుంటే!

...మంత్రికూడా జిల్లాపరిషత్ తన్ను ...కులపక్షపాత ప్రవర్తిస్తున్నారు. అంజయ్య... వరి...లవలో అవలేదుకోగు...ప్రక్కజిల్లాలవారంతా రిజర్వేషనయ్యేవరికి చాలామందికి విశ్లేషిస్తున్నది. ఇకమీద కొత్తగా తీవ్రపరిణామాలకు దారితీస్తుందంటున్నారు ...చిత్తూరు, నెల్లూరు అవిధంగా పరిశ్రమిస్తున్నాయి।

పరిషత్ ఎన్నికలలో ఒక్కటే కనిపిస్తున్నది, డబ్బు - కులం. కొన్నివర్గాలు యీ జిల్లాన్నికూడా డబ్బుతో కొనేస్తున్నారు. గుంటూరుజిల్లాకు చెందిన ఒక వర్గం ఒక ఎం. ఎల్. ఎ వద్దకు పోయి ఓటు అడగబోతే అవతలవాళ్ళు లక్ష యిస్తామంటున్నారు, మీ రేమంటారని

## అమ్మ అనుగ్రహం కోసం కాసు, చెన్నారెడ్డి పడిగాపులు కాస్తున్నారు!

వుంటుందని అన్నారట.

ఏమైనా డబ్బుప్రవాహం ఆగలేదు. ముఖ్యమంత్రి నిలకడలేనిమాటలు, చేతలు కొత్త పద్ధతి ప్రవేశపెట్టడం అనేక అనర్థాలకు దారితీసిందంటున్నారు

○ ○ ○

ఒక ప్రక్కన పరిషత్తుల రభసలో రాజకీయవాదులుండగా, రైస్‌మిల్లర్లనుంచి 20 లక్షలరూపాయలు రాజధానికి చేరిందని, కీలకస్థానాలలో వున్నవారికి దక్కిందని గట్టివార్తలు వచ్చాయి. లోగడ యీ విషయమై గుప్పుమని ఒకవార్త పొక్కడం, తాత్కాలికంగా, వసూలైన డబ్బు ఆగి...

మంత్రులందరూ తమఆస్తిపాస్తులు తెలియజేయాలన్న ముఖ్యమంత్రి, అపూనే ఎత్తడంలేదు కొందరు మంత్రులు చిన్న సామ్రాజ్యాలు నిర్మిస్తున్నారు. అవినీతిని అంజయ్య తొలగిస్తాననడం, చేపలకు వాసన తీసేస్తానన్నట్లున్నదని ఆయనవిషయం తెలిసినవారే వ్యాఖ్యానిస్తున్నారు.

○ ○ ○

పేరు వినిపిస్తున్నది. అలాగే రవణప్ప... అనే మరొకవ్యక్తికూడా. ఎవరు ...విమర్శలు చేసినా అంజయ్యమాత్రం ...చేయదలచిందేదో, చేసేస్తున్నారు. ...అనుగ్రహం వున్నంతవరకు ...తిరుగులేదని ఆయనకు బాగా తెలుసు. అది వాస్తవంకూడా.

○ ○ ○

—గారవ 14వ పేజీలో

మెట్రో షూ కంపెని
కోమల విలాస్ ప్రక్కన
ట్రంకురోడ్ :: నెల్లూరు
అన్నివయస్సులవారికి, అన్నిసైజులలో కన్నులకింపైన రంగులలో, అందమైన మోడరన్ డిజైన్లలో-
మీకు కావలసిన జిప్ షూస్, వెల్వెట్ చెప్పల్స్, క్యాన్వాస్ హీల్స్ అగ్రా, కాన్పూర్, ఢిల్లీ, కలకత్తా, బాటా, కరోనా షూస్, చెప్పల్స్, ట్రాట్, పారగాన్ హవాయి స్లిప్పర్స్
ఇంకెన్నో రకాలు వచ్చివున్నాయి.
మా షోరూమ్‌కు రండి. మీకు నచ్చినవి తీసుకోండి.
మేనేజింగ్ పార్టనర్ : జి. వెంకటరావు
ప్రత్యేకతలు : కాన్వెంట్ షూస్
సరికొత్త డిజైన్లు.

Grams: "SCIENCETEC" Phone: 47 Kota
N. B. K. R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
VIDYANAGAR-524 413, NELLORE [Dt.] A. P.
ADMISSION TO B· TECH· COURSES· 81-82
The last date for receipt of Applications for Admission into 1 year of the 4 Year B. Tech. Degree Courses is extended to 31st JULY 1981. Consequently, the date of Entrance Test stands postponed to 9th AUGUST 1981.
Prescribed Application forms together with Prospectus can be obtained from the Principal of the Institute on payment of Rs. 15/- by cash or by sending Demand Draft drawn on State Bank of India, VidyaNagar (VAKADU) or Indian Postal Order payable at Vidyanagar Post Office in favour of "N B K R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY, VIDYANAGAR" together with a self-addressed envelope [25x10 Cms] affixed with Postal Stamps worth 80 paise.
Vidynagar 1-7-1981. PRINCIPAL



శ్రీనివాసరావు - రాధిక

# పెండ్లిండ్లు * *

★ శ్రీ కస్తూరిదేవి విద్యాలయ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పోలంకి సావిత్రి దే... ఎ. కుమార్తె. వి. ఆర్. కాలేజి లెక్చ...రిక ఎం. ఎ. వధువు. కాకినాడ ...ర్తి ఎ. పి. పి. శ్రీ ముత్తంగి ...రావు కుమారుడు, విజయవాడ బాట్లింగ్ కంపెనీ జూనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసరావు ఎం.ఎస్‌సి., బి. బి. ఎం., బి. ఎం. ఎం. - వరుడు. మే 27 తేదీ సర్వోదయ కాలేజిలో పెండ్లి జరిగింది.

★ వరుడు- నవలూరు శ్రీ పెన్నూరు రమణయ్య 4వ కుమారుడు ఎస్. పి. గా హైదరాబాదులో వున్న వి. వి. నాయుడు తమ్ముడు రాజేంద్రప్రసాద్ బి. కాం., వధువు- వాకిలి, శ్రీ వాకిలి వెంకటరమణయ్య కుమార్తె నళిని (ఎం. ఎ) జూలై 11 తేది నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వివాహం.

★ రెడ్డి-ఆర్-రెడ్డి వరదారెడ్డి తనయ తనూజ వధువు. రేబాల.. శ్రీ తిక్కవరపు రామానుజులరెడ్డి తనయుడు సురేంద్రనాథరెడ్డి బి. టెక్ వరుడు. వివాహం గత 21 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయం

★ బుచ్చి డాక్టర్ శ్రీ వి. అంజనేయులు గారి. అమ్మాయి సమతి ఎం. ఎస్‌సి., అల్లూరు శ్రీ కె. వరమలయ్య కుమారుడు ఇండియన్ ఏర్‌లైన్స్ ఇంజనీరు కృష్ణారావు ఎ. ఎం. ఐ. ఇ మే 28 తేది బుచ్చిలో వధువుయింట వివాహం.

★ మాజీ నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎ. లక్ష్మీనరసారెడ్డి (పెద్ద బుజ్జి) కుమారుడు డి వ కర్; చిత్తూరు వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ పి. రంగారెడ్డి కుమార్తె శైలజ జూలై 10 తేది వి. ఆర్. హైస్కూలులో వివాహం.

★ బుచ్చి - శ్రీ దొడ్ల నారసింహారెడ్డి కుమార్తె విమల; తిరుపతి-శ్రీ చిన్నరెడ్డి గారి సత్యనారాయణరెడ్డి కుమారుడు ప్రసాద్‌ల వివాహం గత 26 తేది బుచ్చిరెడ్డిపాలెంలో జరిగింది

★ వాలిక్స- శ్రీ సిద్దారెడ్డి రమణారెడ్డి కుమారుడు, తన వ్యవసాయ పరిశోధనా వ్యాసాలద్వారా 'జమీన్‌రైతు' పాఠకులకు పరిచితులైన డాక్టర్ ఈశ్వరరెడ్డి ఎం. ఎస్‌సి (అగ్రి) పిహెచ్ డి; కోవూరు శ్రీ బి. సుందరరామరెడ్డి కుమార్తె సుజన వివాహం జూలై 21 తేది టి. వి. ఎస్. కళ్యాణమండపంలో జరిగింది

★ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ... బ్రాంచ్ మేనేజరు శ్రీ మహేంద్రసింగ్ తమ్ముడు రాజేంద్ర సింగ్ ఎం. ఎ. వరుడు; శ్రీ పి. బి. చంద్రభాగ్‌సింగ్ కుమార్తె లక్ష్మి బి. కాం. వధువు క్లాత్‌మర్చెంట్స్ అసోసియేషన్ హాల్లో జూలై 18 తేది జరిగింది.

★ సారథి ప్రింటర్స్ ఉద్యోగి ఎ. దీనదయాళ్, విజయవాడ యాకం రామపుల్లయ్య కుమార్తె మేరీ నిర్మలకుమారి; వివాహం జూలై 27 తేది విజయవాడలో జరిగింది.

★ ఇందుకూరుపేట, మంగిలిపూడి సుందరరావు కుమారుడు సురేంద్రబాబు, గంగవరం జి. మాధవరావు కుమార్తె వసంతలక్ష్మి వధూవరులు: వివాహం జూలై 27 తేది టి. టి. డి. కళ్యాణ మండపంలో జరిగింది

★

## మేము-మీరు

(3వ పేజీ తరువాయి)

అధ్వాన్నంగా వుందని నా అభిప్రాయం. గ్రంథాలయం నామకార్థమైపోయింది. ఇటీవలదాకా సాయంత్రం 6 గంటలకే మూతవేసేవారు. అదేమిటయ్యా అంటే, సిబ్బందికి ఇవ్వడం ఎవరైనా లైబ్రరీకి సాయం కాలం తిరిగ్గావెళ్ళి పుస్తకాలు తెచ్చుకుంటారు. సరిగ్గా ఆ సమయానికే ఈ గ్రంథాలయం మూతవేసేవారు. ఇప్పుడు టైమింగ్స్ మార్చారు గానీ. అందువల్లకూడా ప్రయోజనమేమీ కన బడటంలేదు. పుస్తకాలిచ్చే టేకేంటీ ఏ పుస్తకం ఎక్కడుందో చెప్పగలిగేవాళ్ళు, తీసియ్యగల్గినవారు ఎవరూ. గ్రంథాలయం అలంకారప్రాయమైందే తప్ప, ఎవరికీ ఉపకరించకుండాపోయింది

ఇక సాహిత్యసభలు. వర్ధమానసమాజం సంవత్సరానికి పదిపన్నెండు సాహిత్య సభలు, జయంతులు నిర్వహిస్తుండేది. అవి యిప్పుడేమైపోయాయో తెలియదు. పాత కార్యవర్గం దాదాపు ప్రతినెలా ఒక సాహిత్యసభ జరుపుతుండేది. ఈ కొత్త కార్యవర్గం వచ్చినతర్వాత సంవత్సరానికొకటికూడా జరపలేదు. సాహిత్యసభలు నిర్వహించాలన్న ఉత్సాహం ఈ కార్యవర్గంలో వున్నట్టులేదు.

సత్యాత్వంమార్కెట్ సెంటరు దిసాటిట్లు మోకుశేవిధాంపేరాడు సద్యులకు ఉపకరిచకపోయినా దబ్బుమాత్రం బాగా గుంజుతున్నారు. చెప్పుకోదగ్గ చరిత్ర గల్గిన వర్ధమాన సమాజం ఈగతిపట్టడం మా దౌర్భాగ్యం.

నెల్లూరు -ఎన్. వెంకటరమణ

★

## జనవాణి

(3వ పేజీ తరువాయి)

కి ఈ తరగతులవారి అభివృద్ధిమీద వుండే ఆసక్తి వెల్లడవుతుంది. ఈ కోణంలో చూస్తే మన ప్రభుత్వానికి వెనుకబడిన వారిమీద ఏ శ్రద్ధా లేదనిపిస్తున్నది.

మన జిల్లాపరిషత్తునే తీసుకోండి. 15 సమితులుంటే. అందులో తొమ్మిదిమంది రెడ్లు. మాగుంట సుబ్బరామిరెడ్డి. హరిజన, గిరిజనుల తప్పనిసరి. బి.సి. ఉపాధ్యక్షులుగా నన్నా అవకాశం కల్పించారా అంటే, అదీలేదు. అక్కడా 10 మంది రెడ్లు, ముగ్గురు కమ్మ, ఒకరు క్షత్రియుడు. కాంగ్రెసువారు ఊదరగొట్టే నినాదాల నేతి బీరకాయతనం ఇది! లేకుంటే ఇన్ని పదవులలో ఒక్కటైనా ఇతరకులాలవారికివ్వకూడదా

అదీపోనీ బి. హరిజన గిరిజన సం విషయంలోకూడా అధికార పక్షపాతం ప్రవర్తన సమంజసంగాలేదు. నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ... దాకా రిజర్వు చేశారు మునిసిపాలిటీ ... రిజర్వు చేశారు మంచిదే అయితే ఇల్లా అన్ని రిజర్వు కాదం విచారకరమని రెవెన్యూమంత్రి ప్రకటించడమే ఘోరం. చెప్పేదొకటి చేసేదొకటి అన్నదానికి నిదర్శనం.

నెల్లూరు — కృష్ణారావు

★

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S 1665 of 1980

సిండికేటు బ్యాంకి నెల్లూరు -వాది

Vs.

చల్లా శ్రీరాములు వగైరా.-ప్రతివాదులు

3) యాదగిరి శేషయ్య (వెంకయ్య కుమారుడు) పొట్టేపాళెం గ్రామం నెల్లూరు తాలూకా.

పై పెంబరువ వాది పీమీద 2636.89 రాబట్టుకొనుటకు వేసిన దావా పై నోటీసు నిమిత్తం తే 28.7.1981కి వాయిదా వేయబడినది. ఆరోజు ఉదయం 11 గంటలకు మీవు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడునని తెలుపడమయినది.

-న్యాపతి పాండురంగరావు
వాది అడ్వొకేటు


# రైతులకేమో ఎక్కువ లాభం

# మీకూ, నాకూ మరింతలాభం

మన రాష్ట్రంలో జీవనదులున్నాయి. సిరులు పండే భూములున్నాయి. కష్టించి పనిచేసే రైతుబిడ్డలున్నారు. వీటన్నిటిని సమన్వయ పరచి ప్రభుత్వము వివిధ పథకాలు అమలు చేస్తోంది.

ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధిని చేపట్టడం ద్వారా వ్యవసాయం ఆధునికం చేయబడుతోంది. నాగార్జునసాగర్ కుడికాల్వ, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ, శ్రీరాంసాగర్, తుంగభద్ర సముదాయం- ఈ నాలుగు ఆయకట్టు ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నారు.

వంతులవారీగా నీటిని సరఫరా చేసే వారబంది విధానం రైతుల ఆదరణ పొందుతూంది.

- ★ పొలాలకు కాల్వల ఏర్పాటు
- ★ క్రమబద్ధంగా భూమిని అభివృద్ధిపర్చడం
- ★ రైతులకు పరపతి సౌకర్యాల కల్పన
- ★ సమగ్ర వ్యవసాయ విస్తరణ కార్యక్రమం

పథకాలు అమలు జరిపేందుకు 1981-82 సం.లో రూ. 897 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఈనాడు అధికంగా ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటలు పండిస్తున్నారు.

## రైతుల ఆనందమే మనకు ఆనందం

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నెం. 29



నెల్లూరు 18వ వార్డు !
ఓటరకు విజ్ఞప్తి
మానవ స్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉత్సాహవంతుడు. యువకుడు
Md. ఖాసిముద్దీన్
(బాజాని) బి.ఎస్.సి.
గారు మునిసిపల్ ఎన్నికలలో పోటీచేయుచున్నారు
ఎక్కువ మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రార్థన
—ఇందిరా ప్రియదర్శిని సేవాసంఘం నెల్లూరు.



వస్సేరు శ్రీ కోటంరెడ్డి కోదండరామిరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి ఉష, ఖమ్మంజిల్లా పరిపెర శ్రీ కె. లక్ష్మారెడ్డిగారి కుమారుడు చిరంజీవి గిరిధర్ రెడ్డి వివాహం 21-6-81 తేది నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కల్యాణమండపంలో వైభవంగా జరిగింది.

'న్యూ మోడల్'
ప్రెస్టీజ్
ప్రెషర్‌కుక్కర్లు
Prestige




SALES & SERVICE
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్ : 78 & 1212.



అనుభవమైన
పనితనముతో
నాణ్యత మన్నికగల
రబ్బరు స్టాంపులు
రివాల్వింగ్ డేటర్లు
సకాలంలో తయారుచేసి ఇవ్వబడును
అరుణా రబ్బరు స్టాంపు వర్క్స్
రాయాజీవీధి - నెల్లూరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 216/81

లాండ్ మార్టుగేజి బోర్డు ఆఫ్ యిండియా గుంటూరు రిప్రజెంటెడ్ బై యిట్స్ సెక్రిటరి -వాది
దుగ్గినేని పిచ్చయ్య వగైరా -ప్రతివాదులు
2 నార్నె శిత్తయ్య S/o రామయ్య
3. ఆలూరి రాములు S/o చిన్నయ్య -అనువారికి

యీ నెంబరులో వాది మీ మీద రు 3883-10లు రాబట్టుకొనుటకు దావా చేసినందున మీకుగల ఆక్షేపణలను తే 30-7-81ది ఉదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపునేని లేని యెడల మీ పరోక్షమున డిక్రీ చేయుకురని తెలుపడమైనది.

-జె సి యస్. ఆనురవ్
వాది అడ్వకేటు

గూడూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 67/81

గూడూరు మునిసిపల్ కౌన్సిల్ -వాది
Vs.
ఎ నాగిరెడ్డి -ప్రతివాది

—దావానోటీసు—

యింటిపన్ను వసూలు నిమిత్తం వాది మీమీద పై దావాను తెచ్చియున్నారు. మీ ఆక్షేపణలకుగా వాయిదా తే 31-7-81 ది వున్నది. ఆదినం ఉదయం 11 గంటలకు మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలున్న తెలుపుకోవలయును. లేని యెడల దావా మీ పరోక్షమందే తీర్మానించబడును.

-వాకాటి సుబ్బారామిరెడ్డి
వాది అడ్వకేటు

ప్రజాసేవేతత్పర వరపునెలిగని
నిష్కళంక ప్రజాప్రతినిధి
పది అందరి సేవాభిలాషి అయిన
డాక్టర్
కె. వి. రమణయ్యనాయుడుగారు
29-6-81 తేది జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో కోవూరు తాలూకా కమ్మపాలెం గ్రామ ప్రెసిడెంటుగా ఎన్నికైన సందర్భములో వారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
డాక్టర్ కె. వి. రమణయ్యనాయుడు గారి విజయానికి కృషిచేసిన మిత్రులకు వారిని ఆశీర్వదించిన పెద్దలకు వారి గెలుపుకు తోడ్పడిన కార్యకర్తలకు వారిని ఉత్సాహపరచిన హితైషులకు వారికి అఖండవిజయం ప్రసాదించిన ఓటర్లకు
కృతజ్ఞతలు
రత్నాకరం లక్ష్మిరాజా (నెల్లూరు)
రత్నాకరం చిన్నయ్య (పాండిచ్చేరి)
రత్నాకరం [illegible] (పాదగుంటపాళెం)
రత్నాకరం హరిశ్చంద్ర (కోవూరు)

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. S. 2283 of 1980

సిండికేటు బ్యాంకు నెల్లూరు -వాది
Vs.
వల్లారెడ్డి రవణారెడ్డి వగైరాలు -ప్రతివాదులు
3 ఎ వెంకటకృష్ణారెడ్డి (వెంకట్రామిరెడ్డి కుమారుడు) సురేష్ కట్‌పీసెస్, కాపువీధి - నెల్లూరు.

పై నెంబరువ వాది మీమీద 3880-10 రూపాయిలు రాబట్టుకొనుటకు చేసిన దావా మీ నోటీసు నిమిత్తం తే 29-7-81 దికి వాయిదా వేయబడినది. ఆ రోజు ఉదయం 11 గంటలకు మీవు పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడునని తెలుపడమయినది.

—న్యాపతి పాండురంగరావు,
వాది అడ్వకేటు.

జమీన్ రైతు చందా
సంవత్సర చందా రు 30-00
6 మాసములకు రు 16-00

కృతజ్ఞతలు



గతఇరవై మూడేళ్ళుగా ఎల్లూరు సర్పంచ్‌గా నన్ను ఎన్నుకుంటున్న గ్రామ ఓటరుమహాశయులకు. మరియు గూడూరుసమితి వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న సర్పంచ్‌లకు పెద్దలకు ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు.

సన్నారెడ్డి రామారెడ్డి.
సర్పంచ్ - ఎల్లూరు.
వైస్‌ప్రెసిడెంటు-గూడూరుసమితి

అభినందనలు



జిల్లా జనతా యువమోర్చా అధ్యక్షులు
శ్రీ దువ్వూరు రాధాకృష్ణారెడ్డి B, A, [B, L.]

ఇందుకూరు పేట సమితి ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అగుటకు సహకరించిన యం. యల్. ఏ. లు యం. యల్. సి. లు పెద్దలు సమితి సభ్యులకు హృదయపూర్వక అభినందనలు అందజేస్తున్నారు.



జిల్లా జనతా యువమోర్చా
కార్యవర్గ సభ్యులు
సన్నారెడ్డి వెంకటబాబు రెడ్డి,
జనతా యువమోర్చా ఉపాధ్యక్షుడు
కొత్తపాళెం - నెల్లూరు జిల్లా.

## మెస్సర్స్ ఎస్. రాఘవరెడ్డివారికి జువారి బహుమతి




నెల్లూరుజిల్లాలో జువారిఎరువుల అమ్మకంలో ఉత్తమవిక్రేతలుగా వ్యవసాయశాఖ డెప్యూటి డైరెక్టరు కె విశ్వనాథమూర్తిగారి వద్దనుండి బహుమతి గ్రహిస్తున్న శ్రీ కె సుబ్బారెడ్డి

# సంబరాలే తప్ప సమస్యలు పట్టించుకోరా?

ఎన్నికలు తింటిపెట్టవు. తప్పులూ ... ప్రజాస్వామ్యవ్యవస్థలో ఎన్ని ... ప్రాముఖ్యమైనవే కావచ్చుకాని, ... ఏ ప్రభుత్వమైనా ... ఎన్నికలను లొత్తిగా నిర్లక్ష్యం చేయడం ఎంత అప్రజాస్వామికమో, వే సర్వ్ గా రాసింది నెత్తిన పెట్టు ... వడమూ అంతే అనుచితం. ... ప్రభుత్వంలో ఎన్నికలంటిరు, ఈ వివాదాల వైరుధ్యాలు, ఇవన్నీ చూస్తుంటే ప్రజలకు వినోదం, కాల క్షేపం కోసం వీట్ని జరుపుతున్నారా అనిపిస్తుంది.

సంబరాయితీ ఎన్నికలు ... రంభంనుంచి అనవసరపు వివాదాలు లేవనెత్తుతున్నాయి. ... ఎన్నిక వివాదమే వివాదాస్పదమైంది. తర్వాత పార్టీ ప్రాతిపదికమీద జర గాలా, జరగకూడదా అన్న దొక చర్చ ... మైంది. తర్వాత రిజర్వేషన్ల దొక రగడయింది. ఇప్పుడు జిల్లాపరి షత్తు ఎన్నిక మరొక అంతులేని వివా దంగా సాగుతూంది. ఎప్పటికప్పుడు అపరిష్కృతం, అనిశ్చితం. కడకు ఇది ప్రజల దృష్టిని నిత్యసమస్యలనుంచి మరల్చడానికి చేస్తున్నపనా అని సంశ యించ వలసివస్తోందికూడా.

ఇంతలో నెల్లూరు జిల్లా ... లేదని కాబోలు, మునిసిపల్ ఎన్నికలు ప్రకటించారు. ప్రకటించి నందుకు సంతోషమే, కాని అవి ఆరంభంలోనే వివాదాస్పదం. రిజర్వే షన్లు అనుకున్నట్టే వివాదానికి గుర య్యాయి. ప్రత్యక్ష ఎన్నికలా, కాదా అన్న దొక చర్చ అయింది; పార్టీ ప్రాతిపదిక మీదనా కాదా అన్నదింకొక వివాదమయింది.

ఇవి చాలవన్నట్టు సహకారసంస్థ లకు ఎన్నికలు జరపబోతున్నా మన్నారు; స్థానిక సంస్థలనుంచి శాసన మండలికి జరిగే ఎన్నికలనుకూడా త్వరలో నిర్వహిస్తామంటున్నారు. ఇట్లా ఎన్నికల సంబరాలతోనే ఈ సంవత్సరమంతా కాలక్షేపం అయి పోయేట్టుంది. ఈ సంవత్సరం ఈ చిన్న చిన్న ఎన్నికలతో గడచిపోతే తర్వాత ఎటూ శాసనసభకు ఎన్నికల కోలాహలం ఉండనే వుంటుంది.

ఈ ఎత్తుగడతోనే ప్రతిఎన్నికనూ ఒక వివాదాంశంగా తయారుచేస్తు న్నారా అనేసందేహం ఎవరికైనా కల గడంలో అసహజం ఏమీలేదు. కాక పోతే, సక్రమంగా జరిగిపోవలసిన ఎన్నిక లను యింతగా రచ్చకెక్కించవల సేమిటి. ప్రజలలో అనవసరంగా ఇంత అనుత్తేజ ఉత్కంఠను రేకెత్తిం చడమేమిటి: నిత్యంవేధిస్తున్న చిక్కు లను చీకాకులను పూర్తిగా విస్మరించి. తేరా తొలగకోనుకొని. ఈఎన్నికల కంటే ఘనకార్యం లేదన్నట్టు ఇందు లోనే పుణ్యకాలంకాస్తా గడిపివెయ్యడ మేమిటి?

బడిపిల్లల నోట్ పుస్తకాలదగ్గర నుంచి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలదాకా- సమస్య కానిదేముంది చెప్పండి? బడులుతెరచి నెలకావస్తున్నా పాఠ్యపుస్తకాలకు గతి లేదని పిల్లలు అల్లరిచేస్తుంటే, మరొక వైపు నాలుగునెలలుగా జీతాలు రాలే దని ఎయిడెడ్ పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయులు ఆల్లాడిపోతున్నారు. ఎవరుఏపనిచేయాలన్నా మందిగోలూ ధని సామాన్యులు నలిగిపోతున్నారు. ... రైతులు ఆరటపడుతున్నారు. అంజయ్య నాగార్జునసాగర్ ఉంటే రైతు లకు అరచేతవైకుంఠమైతే చూపారు గాని. ఆవన్నీ యిప్పటికీ ఉత్త వాగ్ దంబరంగానే మిగిలిన్నాయి.

కాంతిశ్రవ్రతలు వరే ... మాత్రంగా తయారయ్యాయి. అటవిగ రాలలో లారీలవాళ్ళు స్వైరవిహారం చేయడమేకాక, వాటితో కొందరు "పెద్ద మనుషుల"కున్న సంబంధాలు కూడా వెల్లడయ్యాయి. ఇతర ప్రాంతాలలో కూడా ఆరాచకశక్తులు విశృంఖలంగా విజృంభిస్తున్నాయి.

వీటన్నిటితోపాటు. యిప్పుడు మంచినీటికి కరువవచ్చింది. అనేక ప్రాంతాలలో జనం అవస్థలుపడుతున్నారు. మంచినీటి పథకాల క్రింద, బావుల త్రవ్వకాలు వగైరా కార్యక్రమా లకు కోటానుకోట్లు వెచ్చిస్తున్నా మని ప్రభుత్వం చెప్పుకుంటూంది కాని. అవి ఏమైపోతున్నాయో, ఎవరి లోకలిసిపోతున్నాయో అర్థం కావ డంలేదు.

ప్రజా దురదృష్టంకొద్దీ ... ప్రభుత్వానికి ... ఈ ఎన్నికల వినోద కార్య క్రమంగా సాగిస్తూపోతూ, ప్రజ లను తన వైఫల్యాలనుంచి పక్కదారి పట్టిస్తున్నట్టుంది. ఎన్నికలు జరగాలి; ప్రజాసమ స్యల పరిష్కారం మరొకవైపు జర గాలి. అదీ సమర్థవంతమైన ప్రభుత్వా నికి లక్షణం. ఈ అంజయ్య ప్రభుత్వంలో ఆ లక్షణాలు కాగడాలువేసి వెతికినా కనిపించడంలేదు. ప్రభుత్వం యింత అసమర్థంగా, అబంధరగా, గందర గోళంగా, రగ్గోలుగా యింతకుముందె

జనాక్షరైషు

న్నడూలేదు. పన్నెండేళ్ళుగా జరగని ఎన్నికలను ఏకోవిధంగా ఆయ్యాయని పించడంతప్ప. అంజయ్య ప్రజలకు చేసిన ఉపకారం, యింతవరకు యున్న దనే చెప్పాలి. ఎన్నికలు తిండి పెట్టవు కడుపు నింపవు అని సామాన్యుడికి తెలియకపోలేదు. ★

# వెనకబడినకులాలకు మోచెయ్యి!

పాత మనువ్యవస్థనుంచి హరిజన గిరిజనోద్ధరణ అని తలపెట్టిన ప్రభుత్వం ఈమధ్య ఇంకొక కొత్తపాట మొదలు పెట్టింది. వెనకబడిన కులాల, తరగ తుల అభివృద్ధి అంటూ వాపోతున్నది. అయితే ఆచరణలో మాత్రం ఈ వివాద లకు పరిష్కారగతి ఎవరూ పట్టించుకోవడం లేదు.

మన ... ప్రజాస్వామ్యం. ఈవిధానంలో, అధి... ఎవరైతే వారికే గుర్తింపు ... అవకాశం, అధికార యంత్రాం గంలో ప్రాతినిధ్యాన్నిబట్టి ఆయా కులాలు వర్గాం గుర్తింపు లెక్క వేసుకుం

### జనవాణి

టున్నాం. హరిజనులకెటూ రిజర్వేషన్లు న్నాయి. వెనుకబడిన వారికేమీ లేవు. ఈ స్థితిలో వారికేదైనా అవకాశం కల్పించా లంటే, పార్టీపరంగా జరగాలి. అంటే ఎన్నికలలో వెనుకబడిన తరగతులవారిని ప్రభుత్వ పార్టీయే జనరల్ స్థానాలలో నిలబెట్టి గెలిపించాలి అప్పుడే ప్రభుత్వ

—కొరవ 7 వ పేజీలో

# వర్ధమాన సమాజమా- వ్యర్థమానసమాజమా?

వర్ధమానసమాజ అధ్యక్షపదవికి శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి రాజీనామా యిచ్చా రన్నవార్త (28 జూన్) నాకేమంత ఆశ్చర్యం కలిగించలేదు. వ్యర్థమాన సమాజంగా తయారైన వర్ధమాన సమాజా

# మేము-మీరు

నికి ఆయన అధ్యక్షులుగా ఉండడంకంటే, లేకుండడమే ఉత్తమం.

మీరు వర్ధమాన సమాజాన్ని జనతా ప్రభుత్వంతో పోల్చారు; కాని ఆ తర్వాత ...

—కొరవ 7 వ పేజీలో


ప్రపంచ వ్యాపార సంతలో
1980లో బంగారుపతకం
1981లో వజ్ర పతకం పొందిన
అత్యుత్తమమైనది

## భారత్ టి. వి.

ప్రతి ఒక్క భాగము అత్యంతాధునికంగా
ఒకటికి రెండుసార్లు పరీక్షించబడినది.

★

ఒకసారి విచ్చేయండి!

## ప్రకాష్ ఎలక్ట్రానిక్స్

(క్రౌన్ టి. వి. సెంటర్)
మురళీకృష్ణభవనమునకు దగ్గర్లో,
ట్రంకురోడ్డు, నెల్లూరు - 524 003


# అభినందన



ఉదయగిరి సమితి అధ్యక్షులు
ఎం. వి. నారాయణరెడ్డి



ఉదయగిరి సమితి ఉపాధ్యక్షులు
మందలపు వెంకటేశ్వర్లు

మన యువనాయకుడు శ్రీ మాదాల జానకిరామ్‌గారి నిరంతర శ్రమతో ఉదయగిరి సమితి ఎన్నికలలో శ్రీ ఎం. వి. నారాయణరెడ్డిగారిని అధ్యక్షుడుగాను యం. వెంకటేశ్వర్లుగారిని ఉపాధ్యక్షుడుగాను గెలుపొంద టకు సహాయపడిన, సర్పంచ్‌లు, పెద్దలు, ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలుపుకొంటూ, నారాయణరెడ్డిగారికి, వెంకటేశ్వర్లుగారికి, మాదాల జానకిరామ్‌గారికి మా హృదయపూర్వక అభినందనలు.

-తల్లపనేని వెంకటేశ్వర్లు,
నందిపాడు.

# నెల్లూరు మునిసిపాలిటీ-

# 28 వార్డులు, 36 స్థానాలు

మునిసిపాలిటీలకు ముహూర్తం నిశ్చయమైపోయింది. ముగ్గురు మంత్రులతో అధికారికంగా, అనధికారంగా మహానాయకులు పెరవేస్తున్నా, చిన్న మున్సిపల్ పంచాయతీ ఎన్నికలు కూడా జరిగిపోవడంతో మునిసిపాలిటీలకు ఎన్నికలు ముఖ్యంగా జరిగించడంలో అలంకారప్రాయంగా మిగిలిపోయాయి.

నెల్లూరు మునిసిపల్ ఎన్నికల రంగంలో తాజాగా నిర్ణయించిన వార్డుల అధికారుల తీర్మానం 28 వార్డులుగా విభజించారు. ఒక్కొక్క వార్డు ఒక్కొక్క కౌన్సిలర్ ఎన్నుకుంటారు.

8 గా హరిజన గిరిజనులకు మూడేసి వార్డులు, మహిళలకు రెండు వార్డులు రిజర్వు చేశారు. ఈ ఎనిమిదింటిలో అదనంగా గెల్చినవారు - అంటే ఒక జనరల్ కౌన్సిలర్, ఒక రిజర్వు కౌన్సిలర్ వుంటారు: వారితో మొత్తం మునిసిపాలిటీలో 36 మంది కౌన్సిలర్లుంటారు.

రిజర్వు చేసిన వార్డులివి:

| | |
|---|---|
| హరిజనులు : | 10, 11, 18 |
| గిరిజనులు : | 2, 5, 12. |
| మహిళలు : | 4 10 |

## ఇదీ వరస!

నెల్లూరు, కావలి గూడూరు మునిసిపాలిటీల ఎన్నికల కార్యక్రమం ఇదీ.

నామినేషను: జూలై 16, 17 తేదీల వరకు

పరిశీలన : 18 తేది

ఉపసంహరణ : 20 తేది

పోలింగు : ఆగస్టు 9

ఓట్ల లెక్కింపు : 10 తేది

వార్డుల వారీగా జరిగిన విభజన క్రింద ఇస్తున్నాము.

1 వ వార్డు: వెంకటేశ్వరపురం (రాంజీ నగర్, పుప్పరాజు నగరాలతో; రైల్వే ప్రాంతం), పాలిటెక్నిక్ ప్రాంతం, గాంధీ గిరిజనకాలనీ వగైరాలు.

2 వ వార్డు: పీవర్సు కాలనీ, శెట్టిగుంట రోడ్డు, మైపాడు రోడ్డు, కొత్త రోడ్డులో కొంతభాగం, జాకీర్ హుస్సేన్ నగర్, బర్మా షెల్ గుంట వగైరాలు.

3 వ వార్డు: శెట్టిగుంట రోడ్డు, వరికూటరు రోడ్డు, పప్పుల వీధి, సాలెవీధి, కుంసాలివీధి, అరుణాచలం వీధి, పీర్ల చావిడి వీధులలో కొంతభాగం, ప్రకాష్ నగర్, కొత్తనగర్, రైల్వే వర్కర్ల క్వార్టర్లు, ఓల్డ్ హౌస్ సంఘం తదితరములు.

4 వ వార్డు: వరికూటరు రోడ్డు, శెట్టిగుంట రోడ్డు, వాలివీధి, అరుణాచలం వీధులలో కొంతభాగం; పీవర్సు కాలనీ, లక్ష్మీపురం, జాడికొండవారివీధి, పి. డబ్ల్యు. డి క్వార్టర్సు.

5 వ వార్డు: వరికూటరు రోడ్డు, శెట్టిగుంట రోడ్డు రి గంటల వీధి, చందూరువారి వీధులలో కొంతభాగం, రంగనాథ్ టౌన్ ప్లానింగ్‌ వారి వీధి, మశీదువీధి, రాణిపేట, దాసన్న రంగయ్యవీధి, వడ్డెరకాలనీ వగైరాలు.

- కొరవ 13 వ పేజీలో

# గ్రంథ సమీక్ష

## వచనకంబరామాయణ పరామర్శ

[రచన : విద్వాన్ దీపాల పిచ్చయ్య శాస్త్రి. క్రవున్ 1/4 పేజీలు VIII-59 వెల రు. 4.00. ప్రతులకు చదలవాడ జయరామశాస్త్రి అండ్ సన్ బుక్ సెల్లర్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు-1.]

మరుపూరు కోదండరామరెడ్డిగారి వచన కంబరామాయణం మీద దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు చేసిన పరామర్శ యిది. రెడ్డిగారి పుస్తకంలో 'మాటొక్క తప్పు' చూపలేమకొని శాస్త్రిగారు ఈ పుస్తకం వ్రాశారు. ఇదొక విచిత్రమైన సంగతి.

మరుపూరు వారికి శబ్దస్వరూపం తెలియదు; అర్థజ్ఞానంలేదు; వాక్యనిర్మాణం, సామెతలు, విషయాలతో పరిచయం లేదు; తెలుగు ఎరుగరు; సంస్కృతం తెలియదు; అరవం రాదు; వ్యాకరణాలంకారాల పరిజ్ఞానం లేదు; వక్యం చదివి అర్థం చేసుకొనే శక్తిలేదు; పండితులగ్రంథాలను పరిశీలించే సాహిత్య సంపత్తిలేదు; కుతర్కపాండిత్యంతప్ప గట్టి పాండిత్యంలేదు- ఈ అంశాలను స్థాపించడానికి దీపాలవారు పూనుకొని ఈపుస్తకం వెలువరించారు.

**బండి నాగరాజు**

అయితే యిందులో విశేషమేమిలంటే, దీపాలవారూ మరుపూరువారూ యాభై సంవత్సరాలపాటు సాహిత్య బంధువులై కలిసిమెలిసి వుండినా, దీపాలవారికి ఇటీవలనే ఆవాత మైనదట-మరుపూరు వారికి తగిన పాండిత్యం లేదన్న సంగతి. విద్యా మే మరి యీ విషయము!

మరుపూరు వారికి కల్గ ప్రఖ్యాతి విరుదు వచ్చినందుకు దృష్టం దీపాల వారన్నారు. దానిని తప్పుగాపట్టుకొని దీపాలవారికేదు నెల్లూరు సాహిత్యరంగంలో కనబడకుండా మరుపూరువారు చేశారు. అందుకు తమ వునికిని తెల్పుకొనడానికి దీపాలవారు ఈ పుస్తక ప్రకటన గావించారు అగుపడుతు వరకు.

దీపాలవారు దోషైకదృష్టితోనే మరుపూరువారి రచనను చూడటంవల్ల, 'మాటొక్కతప్పు' చూపదలచుకొన్నందువల్లను సరసత కొరవడి విరసత పెరిగి తొందరలో తాముకూడా కొన్ని తప్పులను చేశారు.

దీపాలవారు చేసిన కొన్ని పొరపాట్లను సవరించవలసిన అవసరం వున్నది. లేకపోతే ప్రామాణికులైన శాస్త్రిగారి మాటలను విద్యార్థులు యథాతథంగా గ్రహించే ప్రమాదమున్నది. 'ప్రమాదో ధీమతామపి' కదా!

1. "ఒంట బట్టియున్నది" అని రెడ్డిగారు చెప్పుకోగా, "ఒంటబట్టిన గుణము" అని శాస్త్రిగారంటున్నారు. ఇవి రెండూ వేరే.


ఒంటబట్టినది = అలవాటైనది, స్థిరపడినది. ఒంటబట్టినది = సహజముగా కలిగినది.

ఒంటబట్టనేరూపం ఎక్కడ వినృన్నా, చూతుందో శాస్త్రిగారు చెప్పాలి.

2 "కబురు ఇంటిలో కంబంగూడ కవిత్వాన్ని పాడుతుంది" అని మరుపూరు అన్నారు. కంబుని, కంబం అన్నప్పుడు అనుప్రాసం చెడిపోయిందన్నారు దీపాల. కబురు కంబము అంటేనేగాని కుదరదని గూడా అంటున్నారు. దీపాలవారి యీ నిర్ణయం తప్పు. ఒక్క "అంత్యానుప్రాసం"లో మాత్రమే వారి నిర్ణయం తప్పవలసివున్నది.

3 'అందరు చదువుకొలంలో' అనుట తప్పు; 'అందరిలో చదువుకొనే కాలంలో' అనవలె అని దీపాలవారంటున్నారు జాగ్రత్తగా ఆలోచిస్తే తప్పు గానరితోస్తుంది

—కొరవ 13 వ పేజీలో


అయినప్పటికీ, మార్కెట్లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది. మీ రేడియో రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

సాంకేతిక నైపుణ్యం, జపాన్ కు చెందిన నేషనల్ వారిది. నిర్మాత, ఇండో నేషనల్.

